# సంతానం

## 1

కమలవంటి అదృష్టవంతురాలు లేదన్నారు పదేండ్లక్రిందట. చదువుకొన్నవాడు, చక్కనివాడు, పైగా బుద్ధిమంతుడు, దమ్మిడీ కట్నాన్ని గూడా తీసుకోకుండా పెండ్లిచేసుకున్నాడు రామం కమలను. ఏమి చూసి చేసుకున్నాడంటె ఏమి చూసి అని అన్నారంతా. కమల అంత రూపవతి గాదు. కాలేజీలో చదువనూ లేదు. సంగీతపాటకురాలూ గాదు. పెద్ద ఆస్తికి వారసురాలూగాదు. తండ్రిలేనిపిల్ల. అన్నవదినే ఎక్కడో వుద్యోగం చేసుకుంటూ కమలను తల్లికే అప్పచెప్పిపోయినారు. ఆ చిన్న వూళ్లోనే పదిహేనేండ్ల వరకూ పెరిగి పెద్దదయింది. మంచి సౌమ్యత గలపిల్ల. చామనచాయ. సన్నగా నాజూగ్గానేవుంటుంది. తెల్లచీరా. పచ్చ జరీ అంచు జాకెటూ తొడిగి కరణంగారింట్లో స్నేహితురాలు జానకి పెండ్లికి పేరంటం చేస్తుంటే చూశాడు రామం కమలను. అసలు రామం ఎప్పుడూ పల్లెటూరికి వెళ్ళనే లేదు. గుంటూరులోనే పుట్టి గుంటూరులోనే పెరిగాడు. తన యిరవై ఏండ్లూ అక్కడే గడిపాడు. తండ్రి కాలేజీలో లెక్చరరు. బి. ఏ పరీక్షలయినవి. ఆ వైశాఖంలో మిత్రుడు వెంకట్రావు పెండ్లికని ఆవూరు వెళ్లాడు. సరదాగా నాలుగురోజులు గడపటానికని వెంకట్రావుతో తోడి పెండ్లికొడుకుగా వెళ్ళాడు రామం. కరణంగారి కూతురు పెండ్లి. సుందరమ్మగారింట్లో విడిదీను. సుందరమ్మగారిది పెంకుటిల్లే. అయినా వాకిట్లో ఎత్తయిన అరుగులు. ఇంటివెనుక పెద్ద దొడ్డీ, దొడ్లో కరివేపాకుచెట్టు, బాదంచెట్టు, మల్లెమొక్కలూ, గిలకభావి- ఇల్లు చాలా వసతిగలయిల్లే ననిపించింది రామానికి. చల్లగాలి పంకాలు లేకుండానే వచ్చేది. గుంటూరులో తను వుండే డాబాకన్నా యిక్కడే ఎంతో హాయి అనిపించింది. పెండ్లి మూడోరోజున సాయంకాలం దొడ్లో గిలకభావిదగ్గర స్నానానికి నీళ్ళు తోడుకోబోతుంటే కమల వచ్చి 'ఆ గచ్చుతొట్లో నీళ్ళు పోసుకోండి ఫరవాలేదు. మేము తర్వాత తోడించుకుంటాం' అంటూ చెప్పిపోయింది. పెండ్లిపేరంటానికని అందరూ పట్టుచీరెలూ, జరీచీరెలూ కట్టుకొంటే కమలమాత్రంమామూలు తెల్లచీరేకట్టుకోటంచూస్తే రామానికి ఆశ్చర్యం వేసింది. బస్తీలలో పిల్లలమాదిరిగాక ఎంతో చనువుగా తనతో మాట్లాడినందుకు గూడా మురిసిపోయినాడు. పెండ్లికి వచ్చిన బంధువులంతా కరణంగారింట్లో మేజువాణీ తిలకిస్తున్నారు. రామం స్నానం కాంగానే పాంటూ-షర్టూ తొడిగి విడిది యింట్లోనే మంచంమీద విశ్రాంతి తీసుకున్నాడు. తన కంతవరకూ ధోవతి కట్టుకోవాల ననిపించలేదు. కాని ఆరోజున ఎందుకనో తన పాంటుమీద విసుగు పుట్టింది. కట్టుకొందామన్నా తనకు ధోవతి లేదు.

**శ్రీ తన్నీరు**
**లక్ష్మీనారాయణ**

ఇంట్లో సుందరమ్మగారు తప్పితే ఎవ్వరూ లేరు. వాకిట్లో మంచంమీద పడుకొని రామం ఆలోచిస్తున్నాడు. ఇంతలో సుందరమ్మగారు వచ్చి 'ఏం నాయనా. ఒక్కడవే యిక్కడున్నావు. వంట్లో బాగుండలేదా' అని పలకరించింది.

'ఆ ఏమీలేదండీ. అయినా యింకా అక్కడ మనతో పనేముందండీ. పెండ్లికొడుకూ నేనూ కలిసి చదువుకొన్నాము. పెండ్లికి రమ్మంటే సరదాకని వచ్చాను. యీ మూడు రోజులూ చాలా హాయిగా వెళ్ళిపోయినవండీ. రేపు మళ్లీ మాగుంటూరు పోవాలెగదా అని అనుకుంటున్నాను.'

'అదేమిటి నాయనా. మీ గుంటూరు బస్తీ. ఇదేదో చిన్న పల్లెటూరు. పాపం మీరెట్లా గడిపారో యీ మూడు రోజులూనూ.'

'అయితే మీ అమ్మాయి కింకా పెండ్లి కాలేదాండీ' అన్నాడు రామం చటుక్కున.

'అవును నాయనా. ఎలాగవుతుందీ పెండ్లి - సంచులుంటేగదా' అన్నది సుందరమ్మగారు.

'ఎందుకండీ సంచులు. అమ్మాయి మంచిపిల్ల; బుద్ధిమంతురాలు. నిక్షేపంగా చేసుకుంటా రెవరయినా' అన్నాడు రామం.

'ఆ! అంత అదృష్టమా నాయనా' అన్నది సుందరమ్మ.

'నేను బి. ఏ. దాకా చదివానండీ. మీ కభ్యంతరం లేకపోతే మా అమ్మనూ నాన్ననూ పంపిస్తాను. మీ అమ్మాయిని గూడా కనుక్కోండి. ఆమె కిష్టమయితే నేనామెను తప్పకుండా పెండ్లి చేసుకుంటాను. దమ్మిడీ కట్నంగూడా లేకుండా' అంటూండగానే కమలా, యింకో ముగ్గురు పెండ్లిపేరంటాండ్రువచ్చారునవ్వుకుంటూ.

'అరే. తోడు పెండ్లికొడుకిక్కడున్నాడా, పెండ్లికొడుకెంతో వెతుక్కుంటున్నాడీయనగారి కోసం' అన్నది ఆ వచ్చిన ముత్తయిదువులలో నొకామె.

'అవును పిన్నీ. కాస్త విశ్రాంతికోసం ఇక్కడే వుండిపోయాను. ఏముందీ ఇంకా అక్కడ మనం చేసేదీ, చూసేదీనూ. బంతులాటలూ - ఆడవారి పాటలూ తప్ప.” అన్నాడు రామం.

సుందరమ్మగారు రామం పిన్ని ద్వారా అన్ని సంగతులూ తెలుసుకొన్నది. పిల్లవాడు చాలా బుద్ధిమంతుడు. మంచి సంప్రదాయం. ఒక అక్కగారూ ఒక తమ్ముడూ వున్నారు. పెద్ద ఆస్తిపరులుగాదు. తండ్రి సంపాదన తప్ప యింకేమీ లేదు.

మర్నాడు రామం సుందరమ్మగారి దగ్గర సెలవు తీసుకొని ఆ వూరు వదలేక వదలేక వెళ్ళాడు. తప్పకుండా మంచిరోజు చూసుకొని తలిదండ్రులతో రావలసిందిగా చెప్పింది సుందరమ్మగారు. కమలకు గూడా రామం అంటే అదోరకం అయిన ఆప్యాయత కలిగింది. ఆ నాలుగురోజులూ ముఖం కడుక్కోటానికి మరచెంబుతో నీళ్ళు తనే పెట్టేది అరుగుమీద. చదువుకున్న పట్రవాండ్ల మాదిరి ఆడపిల్లలను చూసి కేరింతలు కొట్టలేదు రామం. అందుకనే కమల రామం అంటే అభిమానపడ్డది. యీ సంబంధాని కతని తలిదండ్రులు ఒప్పుకుంటే బాగుండునని ఎన్నో విధాల దేవుడిని ప్రార్థించుకుంది మనసులోనే కమల.

'ఏమండీ, అబ్బా[illegible] మే కాదండీ మన నరసమ్మగారు గు[illegible] ఆ అమ్మాయి మంచి కలు[illegible] పిల్లట. చాలా బుద్ధిమంతు[illegible]



నట. ఆ పిల్ల ముఖం కళకళ్లాడుతూందిటండీ. వైభవ కట్నాలు మనకేమి వుద్ధరిస్తవండీ - ఏదో వాడికి నచ్చిన పిల్ల. రేపు దశమినాడే వస్తున్నామని వ్రాయించండీ' అని బ్రతిమిలాడింది రామం తల్లి రామలక్ష్మమ్మగారు భర్తను. ఏదో అయిదువేలన్నా రావాలని పట్టుబట్టి కూర్చున్న రామచంద్రయ్యగారు గూడా ఇంత చెపుతుంటే తప్పించుకోలేక 'సరే' నన్నాడు.

అనుకున్న ప్రకారమే అన్నీ జరిగిపోయినవి. పిల్లకు పిల్లాడు నచ్చాడు. పిల్లవాడికి పిల్ల నచ్చింది. కట్నాల ప్రస్తాపనే లేదు. ఐదు రోజులూ పెండ్లి వైభవంగా జరిగింది. కరణంగారి కూతురు పెండ్లి చలవ అని అనుకున్నారు కమలా రామారావు గూడా. 'అదృష్టమంటే కమల[illegible] అదృష్టం'' అని అన్నారు అంద[illegible]డు.

## 2

[illegible]వాహమయిన ఆరునెలలకే రామానికి ఉద్యోగం దొరికింది. జీతం నెలకు నాలుగు వందలు. కోడలు వచ్చిన వేళా విశేషం అన్నారు రామలక్ష్మమ్మగారితో అంతా. రామం ఎంతో సంతోషించాడు. కమలతో పాటు అదృష్టం గూడా కలసి వచ్చిందనుకున్నాడు. పట్నంలో కొత్త కాపురం పెట్టాడు. ఎంతో హాయిగా గడచిపోయినవి అయిదేండ్లు. చీకూ చింతా అనేది ఎరగరా దంపతులు. చాలినంత డబ్బు, కమలకు కోరినచీరె కోరిన నగ. ఒకసారి సుందరమ్మగారు వచ్చి ఒక నెలరోజులు కూతురూ అల్లుడూ ఖులాసాగా వుండటం చూసి వెళ్లింది. రామం తలిదండ్రులు గూడా ఒక వేసవి శెలవులు పట్నంలో గడిపి వెళ్ళారు. చిలకా గోరింకల్లా వున్న దంపతులను చూసి బంధుజనం అంతా సంతోషించారు. నిజంగా అటువంటి కోడలు దొరికినందుకు మరి మరీ సంతోషించింది రామలక్ష్మమ్మగారు.

ఒక నెలరోజులు శెలవుపెట్టి తన బంధువుల యిండ్లకు పోయివద్దామని బయలుదేరారు రామం కమలాను. వారం రోజులు గుంటూరులో వుండి బందరులో నున్న అక్కయ్యగారింటికి వెళ్ళాడు రామం భార్యాసమేతంగా. తమ్ముడినీ తమ్ముడి భార్యను ఎంతో మర్యాద చేసింది పంకజమ్మగారు. ఒకరోజున రామంతో అన్నది:

'రామూ! అంతా బాగున్నది కాని కమల కొక్క కూతురన్నా పుడితే మా నారాయుడికి పెండ్లాన్ని వెతుక్కోనక్కర్లేదురా. అదొక్కటే కొరతగా వుందిరా నాకు' అని అన్నది. రామం ఒక చిన్న నవ్వు మాత్రం నవ్వి వూరుకున్నాడు కమలవైపు చూసి. కాని కమల మనసుమాత్రం చివుక్కుమన్నది. తనలో ఒక కొరతను చూపించింది గదా వదినెగారు అని అనుకొన్నది. బందరు నుంచి విశాఖపట్నంలోనున్న బావమరది గారింటికి బయలుదేరాడు రామం. సిండియాలో చిన్న గుమాస్తాగా పనిచేస్తున్నాడు కమల అన్నగారు శంకరం. నెలకు నూరు

# ★ సంతానం ★

రూపాయలిస్తారు. ఒక చిన్న యిల్లు గూడా పూరికే యిచ్చారు. చాలీచాలని యిల్లు. అందులోనే నలుగురు పిల్లలతో కాపురం చేస్తున్నాడు శంకరం. కాంతానికి అంటే కమల వదినెగారికి కమల అంటే నిష్కారణమైన కోపం. పెద్ద ఉద్యోగస్థుని భార్యననే గర్వం కమలకు వున్నదని ఆమె అనుమానం. అందుకనే కాబోలు 'ఆ. ఎంత సంపాదిస్తేమటుకు ఏం లాభం. పిల్లా జెల్లా లేందే ఎందుకూ వందలూ, వేలూను.' అని అవసరం అయినపుడూ లేనపుడూ గూడా అంటుండేది కమలతోనూ, ఇరుగు పొరుగు అమ్మలక్కలతోనూ. కమలకు అన్నయ్యగారింట్లో నాలుగు రోజు లుండేటప్పటికి పిచ్చెక్కినంతపనయింది. 'ఏమండీ. యిక మావూరుపోయి శెలవులయిందాకా అక్కడే వుండి పట్నానికి పోదాం' అన్నది రామంతో. 'సరే' నన్నాడు రామం.

అత్తగారింటికి వచ్చేశారు రామం కమలానూ. అక్కడ మాత్రం ఏమయింది. 'అయితే సుందరమ్మగారూ. అమ్మాయికి...' అని సణిగేవారే ఆ వూళ్లో ఆడంగులంతా. 'ఆ. ఇంకా ఆ అదృష్టం కలగలేదమ్మా' అని సమాధానం చెపుతుండేది వారందరికీ సుందరమ్మగారు. 'మాశారా. కరణంగారి అమ్మాయికి ఒక కొడుకూ ఒక కూతురూను. నిరుడేగదా పంతులుగారి సీతమ్మ అత్తారింటికెళ్ళింది. అప్పుడే కంటానికని వచ్చింది. ఏమోనమ్మా, మనుమణ్ణి ఎప్పుడు ఎత్తుకుంటావో పాపం' అంటూ ఓదార్పు వెల్లడిచేసింది పొరుగింటి హనుమాయమ్మగారు. ఈ కబుర్లన్నీ వింటుంటే కమలకు కంటకంగా వుండేది. 'ఏమండీ ఇంకా శెలవు ఎన్నాళ్ళుంది' అనేది రోజూను. 'ఏం కమలా అంత తొందర, రేపే పోదాంలే - పట్నంలోనే నాలుగురోజులు విశ్రాంతి తీసుకోవచ్చు' అని పట్నం వెళ్ళారు రామం కామలాను శెలవు యింకా నాలుగురోజు లున్నప్పటికీని.

'ఏమండీ, వీండ్లందరకూ ఎందుకండీ బాధ మనకు పిల్లలు లేరనీ. అబ్బా, యింకో నాలుగురోజులా వూళ్ళల్లోవుంటే నా తల పగిలిపోయేదనుకోండి.' అని అంటుంటే కమలమీద ఎంతో జాలివేసింది రామానికి. 'అదేమిటి కమలా అంత ఖంగారు దేనికి. పిల్లలు పుట్టరనే బెంగ దేనికి యిప్పుడే. అయినా అయిదేండ్లకే ఏం ముంచుకపోయి ఖల్లో వీరంతాను' అని మాత్రం అన్నాడు రామం.

అలానే యింకో ఐదేండ్లు గడచినవి. ఉద్యోగంలో గూడా ప్రమోషను వచ్చింది రామానికి. ఇప్పుడు నెలకు ఎనిమిది వందలు జీతం. ఒక కారు గూడా యిచ్చేరు. ఒక చిన్న బంగాళాలో వుండేవారు. కోరినదల్లా వుంది. కాని ఆ కొరతమాత్రం కొరతగానే వుండిపోయింది. కమలకుగాని రామానికి గాని అది కనబడేదిగాదు. కాని హాయిగా వుండనిస్తుందా బంధుజనం. మేనకోడలు పెండ్లికి రావలసిందిగా పిలుపు వచ్చింది బందరునుంచి. బందరు వెళ్ళటానికనంగానే భయం వేసింది కమలకు. 'మీరొక్కరే వెళ్ళి రాగూడదూ' అని అడిగింది. 'బాగుండదు కమలా. అయినా మనన్నేమి చేస్తారు చెప్పు వాండ్లు. పోయి వద్దాం' అని అన్నాడు రామం. తప్పలేదు ప్రయాణం. పెండ్లికి తన తోడుకోడలు గూడా వచ్చింది. మరదికి గుంటూర్లోనే పుగాకు కంపెనీలో నౌఖరీ. నెలకు నూట పాతిక యిస్తారు. తోడుకోడలు నల్లటి పాత చింతపండు - అయిందానికీ కాని దానికీ మొగుడుతో యుద్ధమే. 'పిల్లా జేడుస్తుంటే వినిపించటంలా - చేటంత చెవులకు. నలుగురుతో పేరంటానికి పోవటానికన్నా వీలులేదు. వెధవ పిల్లలు. తీసుకోండి' అంటూ మరదిచేతుల్లోకి ఆఖర్ర వెధవను వదిలేసి వెళ్లింది తోడికోడలు. అయినా పెండ్లికి వచ్చిన నలుగురూ తోడికోడలుకు చూపే మర్యాద తనకు చూపలేదు. పైగా తనతో సత్యంగా మాట్లాడిన వారుగూడా లేరు. వదినెగారుగూడా అన్ని పనులూ తోడికోడలుకే చెప్పేది. తనంటే ఆయింట్లో ఎవరికీ ప్రేమగాని గౌరవంగాని వున్నట్లే లేదు. పైపెచ్చు అందరికీ తనను చూసినా తన సొమ్ములు చూసినా తన చీరెలను చూసినా అసూయగా వుండేది. ఆఖరుకు అత్తగారు గూడా 'ఆ. ఏమిటో, మారామం ఖర్మ అలాగుంది. ఎన్నివందలు సంపాయించుకొంటే ఏం. పిల్లా జెల్లా?' అని అనేసింది. కమలను చూసి ఒక్కరూ జాలి గనబరచక పోవడం రామానికి గూడా కష్టం వేసింది.

'ఏరా రామూ. పిల్లలు లేరటగా. ఏదో రామేశ్వరం అన్నా వెళ్ళిరండిరా. కని విరగడ అవుతుందేమో' అని అనేవాండ్లే అంతాను. రామానికి ఎంతో కష్టం వేసింది. ఇన్నాళ్ళూ తామెంతో హాయిగా వుంటున్నామనుకున్నారు. కాని యీ వాతావరణంలో తమ కేమీ విలువలేదని తెలిసిపోయింది. మగవాడయి తనే అలా అయిపోతే యిక కమల సంగతి ఎలాగుండివుండాలో వూహించుకొని మరీ విచారించేడు.

మర్నాడే పట్నం బయలుదేరాడు భార్యతో.

## 3

'కమలా ఎందుకు చెప్పు ఇంత బెంగ. మనకో అదృష్టం వుందో లేదో' అన్నాడు భార్యతో.

'అదేమిటండీ. ఎవరికి బెంగ. నాకు పిల్లలు లేరని కాదుగానీ మన్య వీండ్లందరకూ ఎందుకో యింత బాధ అని. వాండ్లు కంటే కన్నారు. ఇంకా కనమనండి. అంతే గాని మనల్ని చూసి వీండ్లేడవటం దేనికి అని. అసలు పిల్లలను కని వీండ్లేమంత సుఖపడి చస్తున్నారండీ. మాకాంగా మా అన్నయ్యపనే అగచాటు - ఒక్కపూట తింటే రెండోపూటకు దిగులే. మీ అక్కయ్యకు ఒక్క కూతురు పెండ్లితోనే తెలిసిందిగా. అయినా మనకు వుండే లోటేమున్నదీ అని. ఉన్నన్నాళ్ళూ తింటాం. తర్వాత సంగతి తర్వాత.' అని అన్నది భర్తతో కమల.

'అది గాదులే కమలా. మనం ఎంత తిన్నా ఎంత సంపాదించినా సంసారంలో వుండే సుఖాలు దుఃఖాలు వాటికవే సాటి. అయినా మనంమాత్రం రామేశ్వరం పోయి వస్తే వచ్చే ప్రమాదమేముంది చెప్పు. చూసినట్లూ అవుతుంది. ఫలితం వుంటే వుండవచ్చుగూడా. మా ఆంజనేయులు మొన్ననే చెప్పాడు. ఇలాగే వాడికి పాతికేండ్లకు

మంత్రిగారేదో మహా చిరాకులో వున్నారు. ఏదో రాయబోయి, పెన్సిల్ కోసం ఎంత వెతికినా అది కనిపించక పోగా, శెక్రటరీని కేకేశారు.

"నా పెన్సిల్ ఏదయ్యా?"

శెక్రటరీ చిత్తర పోతూ నాలుగు మూలలా వెదికి—

"చిత్తం. తమరి చెవిలో వుందండి!" అన్నాడు.

"చెవ్వి ఎక్కడుందయ్యా?" అని అడిగారు చిరాకుతో చిటపటలాడి పోతున్న సచివోత్తములు!

కూడా పిల్లలు లేరట. వారూ వీరూ చెప్పితే రామేశ్వరం అవీ వెళ్ళివచ్చాడుట. ఆ సంవత్సరం లోపలనే కొడుకు పుట్టాడుట. నీవు వప్పుకుంటే యీ సంవత్సరమే మనంగూడా వెళ్లివద్దాం కమలా' అన్నాడు రామం.

'అబ్బా మీకూ పుట్టిందీ యీ వెర్రి! యిన్నాళ్ళూ అందరూ అంటున్నా వూరుకున్నాగాని మీకుగూడా యిదొక కొరతగావున్నదని నాకు తెలియలేదు'

'అదేమిటె కమలా, పుట్టినతర్వాత పెండ్లీ పేరంటం అన్నారు. దాని తర్వాత మరి సంతానమే గదా కోరేదీనీ కావలసిందీను? అదిలేకపోతే కొరతగాదని అనుకోటమెట్లా? కొడుకులూ కూతుండ్లూ కలగటం వాండ్లను పెంచి పెద్దచేయటం వృధాప్యంలో వారి వల్ల సుఖపడటం యివన్నీ జీవితంలో భాగాలేకదా. ఇంతటితో ఆగిపోతే కొరత జీవితమే?'

"ఏమిటండీ ఇన్నాళ్లూ మీరిలా గంటారని నేననుకోలేదు. ప్రాప్తంవుంటే పుడతారు లేకపోతే లేదు. అంతేగాని తృప్తి అనేది, లేకుండా లేనిదానికి వగచి ప్రయోజనం ఏమిటండీ. ఉన్నన్నాళ్ళూ హాయిగా వుంటే చాలదా అని అనుకునే దాన్ని. కాని మీరుగూడా కష్టంపెట్టుకున్నారని అనుకోలేదు. ఏంచేస్తాను నా ప్రారబ్ధం. నన్ను గాకుండా మరొకర్నెవరినన్నా చేసుకొనివుంటే మీకీ కష్టమే వుండేది గాదు కాబోలు.. అయినా ఎందుకండీ మీకు బాధ" అని అడిగింది కమల.

'అదిగాదు కమలా ఇటుచూడు రేపు నా తర్వాత నీ వొక్కతెవే యీ జీవితం గడపవలసివస్తే...?' అని అన్నాడు రామం.

'చాలు లెద్దురూ పాడుమాటలూ. ఇహ వూరుకోండురూ మీ పుణ్యమా అని' అని మాత్రం అనేసి వూరుకొంది కమల.

క్రమేపీ వారికి సుఖం అనేది సన్నగిలింది. విసుగు పుట్టుకొచ్చింది. బంధువుల యిండ్లకు వెళ్ళటం మానివేశారు. వారుగూడా యిటు రావటం మానివేశారు. ఉత్సాహం తగ్గటం పైగా మనోవ్యాధి ఏర్పడింది కమలకు. అప్పటికిగాని రామానికి తెలిసిరాలేదు తను చేసిన పొరబాటు. నలుగురుతోపాటు తనుగూడా కమల మనస్సు పాడుచేశాడు.

కాని చేసేదేముంది. క్రమంగా కమల నీరసించిపోయింది. మంచం పట్టింది. ఏ డాక్టర్లు కుదర్చగలరు మరి మనోవ్యాధిని? పిల్లల్నిగన్న తల్లులే భూమిమీద వుండటానికి అర్హులు అని లోకమంతా అన్నట్లు అనిపించింది కమలకు. పాపం కమల కృంగి కృశించిపోయింది. ఒకనాడు రామంతో అన్నది. 'ఏమండీ, నేనింకెన్నాళ్ళో బ్రతకను. మీ రింకో కమలను చేసుకొని కొడుకులనూ కూతుండ్రనూ సంపాయించుకోండీ' అని. కండ్లనీళ్లు తుడుచుకుంటూ 'ఏమిటి కమలా యీ పిచ్చిమాటలు, నాకు నీవు లేకపోయింతర్వాత కూతుండ్లూ కొడుకులూ దేనికి కమలా. నీతోనే నాకు. నీవుంటే నాకంతే చాలు. నీకు తిరిగీ ఆరోగ్యం చేకూరితే నాకదే పదివేలు. ధైర్యం తెచ్చుకో కమలా. నే నన్నమాటలు మరచిపోవూ.' అని ఓదార్చాడు కమలను.

కమలస్థితి మరీ నీరసించింది. ఒకరోజున 'అమ్మా, ధర్మం బెట్టరూ' అంటూ అరవై ఏళ్ళు పైబడిన బక్కచిక్కిన ముసలమ్మ గుమ్మంలోకి వచ్చింది. అంత నీరసస్థితిలో గూడా కమల ముసలమ్మను గుర్తుపట్టింది. 'అదేమిటి పిన్నిగారూ, మీకివేం రోజులూ' అంటూ పల్కరించింది.

'ఎవరమ్మా, మీరూ?' అంటూ దగ్గరగా వచ్చింది ముసలమ్మ.

'నేనండీ - కమలను. గుర్తు చిక్కలే' అంటూ లేచి కూర్చుంది మంచంమీదనే కమల.

'ఆ, నువ్వా కమలా. అయ్యో తల్లీ, ఎందుకమ్మా యిలా అయిపోయినావు. నా తల్లీ ఏమని చెప్పను తల్లీ, నా బ్రతుకు చివరకు యిలా తెల్లారుతుందని కల్లోగూడా అనుకోలేదు తల్లీ. నలుగురు కొడుకులూ, నలుగురు కూతుండ్లూ వుండి కూడా ముష్టి ఎత్తుకొని బ్రతకవలసి వస్తుందని అనుకోలేదు తల్లీ - ఏదో కనిపెంచేవరకే సంతానంగాని ఏం సంతానం తల్లీ. ఉన్నదంతా వాండ్ల చదువులకనీ వాండ్ల పెండ్లిండ్లకనీ ఖర్చు చేసి చచ్చాడాయన. తీరా వీండ్లు పెద్దవాండ్లయ్యాక తల్లిముండలను చూస్తేనా. కోడండ్ల మాటలు విని ఒక్కరూ పిడికెడు అన్నం పెడితే ఒట్టు తల్లీ. నాకు పెడితేనే అయిపోతుం దన్నట్లు యింటినుంచి వెళ్ళగొట్టారమ్మా. ఒక్క వెధవా కన్నకడుపు మీద కనికరం చూపించాడా. పెద్దవాడికి నెలకు రెండువందలూ స్తవి. ఏం ప్రయోజనం. అంతా అమ్మగారి దయ. ఆమె తల్లీ - ఆమె తమ్ముడూ వుండి తినవచ్చును గాని నే నుండటానికి వీల్లేదు ఆ యింట్లో. రెండోవాడు పెండ్లానికి నూరేసి రూపాయలు బెట్టి చీరెలు కొంటాడుగాని నాకొక పాతగుడ్డ తీసియివ్వటానికి శక్తి లేదుట. ఇహ మూడోవాడు మిలిటరీలోకి చేరి ఏ మూలకు పోయాడో ఎవరికీ తెలీదు. అసలున్నాడో చచ్చాడో గూడా తెలీదు. నాల్గోవాడన్నా యింత పెడుతాడేమోనని అనుకున్నా. 'చాలుచాల్లే. పెద్దవాండ్లందరూ ఏమయినారు. అక్కడికే పో. నాకు మటుకు నువ్వేమిపెట్టావు. ఏదోకష్టపడి చదువుకున్నందుకు యీ వుద్యోగం దొరికింది. యీ సంపాదించుకొనేది నాకే చాలటం లేదు' అన్నాడు. వాడి పెండ్లాం పౌడరు డబ్బాలకూ సినీమాలకూ అయిందాట్లో సగం పారేస్తే నా జీవితం వెళ్లిపోతుంది తల్లీ. కానయితే ఏంచెయ్యనూ ఒక్కడికి కనికరం లేదు. కన్నవాండ్లకే యీలాగుంటే యిక పరాయమ్మలుగన్న అల్లుండ్లకేముంటుంది చెప్పు. ఏదో ఎంతయినా కన్నప్రేమగదూ. వారి బ్రతుకులు వారు బ్రతకనీ అంతే చాలు, మధ్య నేనెందుకు వాండ్లను వేధించటం అని ఏదో కాలూ చేయీ ఆడినన్నాళ్ళూ నాపొట్టను నేనే పోషించుకుందాం అని యీ పాత్రతో బ్రతుకుతున్నానమ్మా. ఏదోశక్తి వున్నన్నాళ్ళూ యిలాగే తిరుగుతాను. దొరికినవేళ తింటాను. లేనివేళ కృష్ణా రామా అంటూ పడుకుంటాను. ఇలా అయింది తల్లీ నా బ్రతుకు' అని వెళ్లబోసుకున్నది శాంతమ్మగారు.

ఈ మాటలు వింటుంటే కమలకు చెప్పరాని ఆవేదన ఒడలు పట్టరాని సంతోషం వచ్చినవి. 'పిన్నిగారూ! పాపం ఎటువంటి సంసారం ఏస్థితికి వచ్చిందండీ. చిన్నపుడు నే నెన్నిసార్లు మీ యింట్లో పాలూ పెరుగూలతో అన్నం తినలేదు చెప్పండీ! ఇప్పటికీ జ్ఞాపకం వుంది. నాకు వంట్లో ఖులాసా లేదు. మీరు యీ యింట్లోనే వుండిపోతే నేనెంతో సంతోషిస్తాను' అని శాంతమ్మగారి నెంతో బ్రతిమాలుకొంది. ఒక పదిరోజులు శాంతమ్మగారు వండి పెట్టారు. కమల మళ్లీ మనిషయింది. రామం వేయి దేముళ్ళకూ నమస్కారం చేశాడు. కమల కెక్కడలేనీ వుత్సాహం వచ్చింది. శాంతమ్మగారిక్కొత్త మల్లుచాపులు తెప్పించింది. 'పిన్నిగారూ మీరు నాకెంతో సాయంచేశారు. ఇహనుంచీ మీరు పనిచేస్తే వల్లగాదు. ఈ యిల్లు వదలిపోవటానికి గూడా వల్లగాదు. మాకేం డబ్బుకు లోటులేదు. మీ వంటివారికి పెడితే పొయ్యేదీ లేదు. ఈ రోజునుంచీ యీ యింటికి మీరే పెద్ద' అని అంటుంటే శాంతమ్మగారు కమలను ఎన్నోవిధాల దీవించింది.

'కమలా. నీవు మళ్ళీ జన్మ ఎత్తినట్లుంది కమలా. నాకెంతో సుఖంగా వుందిప్పుడు. పోయిన ప్రాణం బ్రతికించింది మీ పిన్నిగారు' అన్నాడు రామం.

'నిజంగానండీ. పిన్నిగారిని చూస్తే నా రోగం ఎగిరిపోయింది. ఎందుకండీ వెధవ పిల్లలు. పిల్లలెవరో తల్లులెవరో. తేల్లో,

(54-వ పేజీచూడండి)

## ★ జీవితపు ఆఖరిసోపానాలు ★

చేతికిచ్చాడు. మరునాడేపోయి జాయిన్ కావలెనని ఉంది. రామారావు గుండె నీరైపోయింది. వంటి మీద కారుతూన్న చెమటతో చినిగిన చొక్కా అంతా తడిసిపోయింది. ఇది పేరయ్య చేసిన పని అనుకున్నాడు. న్యాయానికి కాలం గాదని మనస్సుకు నచ్చచెప్పాడు. సాయంత్రానికి ఇంటికి బయలుదేరాడు.

మనస్సులో రైళ్ళు పరుగెత్తుచున్నట్లుగా వుంది. బ్రతుకే భారమై పోయింది గదా అనుకొన్నాడు. 100 మైళ్ళ దూరంలో నున్న గ్రామానికి భార్యాపిల్లలతో చేతిలో చిల్లిగవ్వలేని నేను ఎట్లా పోయేది. ఎట్లా పోగలను. అనుకుంటూ కాళ్ళను రోడ్డు మీద ఈడుస్తున్నాడు. దారిలో పేపర్లో "విశాఖపట్టణంలో ఉపాధ్యాయుని ఆత్మహత్య" అన్నది చదువుకొని తనకంటె అతడు ఎన్నోరెట్లు గొప్పవాడు. ధన్యుడు. అనుకొంటూ ఇల్లుచేరాడు.

ఇంటివద్ద శాంత ఇంట్లో మిగిలి ఉన్న అరసోలెడుబియ్యం అన్నంవండి అదే పాయసంలాగా భావించి తృప్తిపడుచూ లోనికి పీక్కొనిపోయిన కండ్లతో చిరునవ్వుతో స్వాగతమిచ్చింది. కాని రామారావు దానిని సంతోషంతో స్వీకరించలేక పోయాడు.

శాంతకు భయమేసింది. రామారావు లోనికి పోయి మంచంమీద కూలబడ్డాడు.

"ఏమిటి అలాగున్నారు?" అని భయపడుతూ శాంత అడిగింది.

"ఏముంది. ఏమీ లేదు అతడెంత ధన్యుడు." అన్నాడు రామారావు ఖిన్న హృదయంతో ఆకాశంవేపు చూస్తూ.

"ఎవరండి?"

"నాలాంటి ఒక ఉపాధ్యాయుడు. సంవత్సరాదరోజు తన భార్యాబిడ్డలను సంతోషపెట్టలేకపోతున్నానుకదా! అని సముద్రానికి బలియైనాడు. ఎంత ధన్యుడు. అట్లాగే నేను గూడ......"

"అదేమి మాటలండి? కష్టములు కలకాలం ఉండవుగదా? ఎప్పటికైనా మంచి రోజులు వస్తవిలే!" అని అన్నది శాంత అతని మాటకు అడ్డం వచ్చి.

"మనకా, పిచ్చిదానా! ఇంకేం మంచి రోజులు. పొయ్యే రోజులు రావాల్సిందే. ప్రస్తుతానికి ట్రాన్సఫరు వచ్చింది" అంటూ జేబులోంచి కాగితం తీసి చూపించాడు రామారావు వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ.

శాంత మౌనం వహించింది.

రేపు ప్రయాణానికి దమ్మిడీ లేదు. ఇంట్లో అమ్మడానికి సామాన్లు లేవు. ఎట్లా పోను. అని రామారావు వారియొక్క అధోగతిజీవితాన్ని మరల ఒకసారి భార్యముందు జ్ఞాపకంచేసి నిద్రపోయాడు.

శాంతకు నిద్రపట్టలేదు. ఆలోచించింది. మెడలో మిగిలిన మంగళసూత్రం చేతికి తగిలింది. స్త్రీకి నిజాయితీ, పాతివ్రత్యం, పతిభక్తి ముఖ్యం అనుకొన్నది. వెంటనే ఇంట్లో డబ్బాలో మిగిలిన పసుపుకొమ్ము మెడలో ధరించింది. తెల్లవారింది.

తెల్లవారగనే భర్తకు ఎదురుగా పోయి "దీనిని అమ్మి ప్రయాణానికి సిద్ధముకాండి లేకపోతే ఉద్యోగం పోతుంది" అంటూ భర్త చేతిలో తన మం-గ-ళ-సూ-త్రం ఉంచింది ఆ ఉద్యోగమునే నమ్ముకొన బట్టే ఇంతదూరం వచ్చిందని తెలుసుకొనలేని అమాయకపు శాంత.

రామారావు భార్య మాటకు "వద్దు" అని చెప్పదా మనుకొన్నాడు. కాని నోరు రాలేదు. చూస్తుండగనే కళ్ళల్లో నీరు తిరిగినై. వాటితోనే దాన్ని కడిగి పవిత్రం చేశాడు. కాని దాన్ని తీసుకొని బజారు వైపు నడవక తప్పింది కాదు. ★

భర్త: రాత్రి నాకు కాలి మీద పాముకాటు వేసినట్లు కలవచ్చిందే!

భార్య:-అయ్యొయ్యో!... ఈమూలిక దగ్గిర పెట్టుకు పడుకోండి. ఏపామూ మిమ్మల్ని కరవదు.

ఒక గంటలో యావ్వనము
కామస్తంభన
ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది విరాళచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును. రు 2 8.0.
మదన మంజరి ఫార్మసీ
184, గోనాబజారు రోడ్డు, మద్రాసు.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కురోడ్డు
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్డు
వెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ
ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి

నాగసింహ లేహ్యము


బంగారు చేర్చబడినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—
20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.
జి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి. నెల్లూరు జిల్లా.

కుష్ఠు ★ బొల్లి
తగ్గైరా మేహపుచ్చులు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, కొట లాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

## ★ సంతానం ★

(10-వ పేజీ తరువాయి)

లేరో అని ఏడవటం తప్పితే ఏముంది చెప్పండి. అంతా మన ఖర్మ తప్ప ఇంకేమీ లేదు. పాపం శాంతమ్మగారికి ఎంతమంది వున్నా ఏం చేశారో చూడండి ఆమెను. ఏదో వుద్ధరిస్తారనుకుంటాం గాని తీరా వాండ్లవల్ల కలిగే సుఖానికన్నా దుఃఖమే ఎక్కువ కనబడ్డది. ఎన్నడో జరగబొయ్యే దానికని ఇప్పట్నుంచీ ఏడవటం ఎంత తప్పో యిప్పటికన్నా తెలిసివచ్చిందాండీ. ఇన్నాళ్ళు పిల్లలు లేరే అని అఘోరించడం ఎంతో తప్పయింది అసలు మన బంధువులంతా మనకు పిల్లలు లేరని గాదండీ విచారించడం. వీళ్లకు పిల్లలు లేరే వీండ్లు హాయిగా వుంటున్నారే, వీండ్లకు కష్టాలు లేవే అని లోలోపల అసూయపడుతూ పైకిమాత్రం మన కేదో కొరతవున్నట్లు చూపించి మనలను ఏడిపించటం తప్ప. అంతే నంటారా' అన్నది కమల.

'అంతే కమలా, నిజంగా అంతే. యీ అఘోరించేవాండ్లే రేపాక వేళ మనకే గనక పిల్లలు పుడితే యింకా అఘోరిస్తారనుకో' అన్నాడు రామం.

'నిజంగానే?' అన్నది కమల.

'చూస్తావుగా' అన్నాడు రామం. ★